సాక్షి పల్నాడు

ఆదివారం । 16 । జూన్ । 2024



వైభవంగా దివ్య పడి పూజ

పిడుగురాళ్లరూరల్: మండలంలోని అయ్యప్పనగర్‌లో వేంచేసియున్న అయ్యప్పస్వామి దేవస్థానంలో వైభవంగా పడిపూజ మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు.



మల్లేశ్వరస్వామి కల్యాణం

ఫిరంగిపురం: గొల్లపాలెంలో వేంచేసియున్న గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ 14వ వార్షికోత్సవం, స్వామివారి కల్యాణం శనివారం నిర్వహించారు.

ఘనంగా ఆంజనేయస్వామి తిరునాళ్ల



రొంపిచర్ల: మండలంలో కొత్తపల్లి డొంక వద్ద గల శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయ తిరునాళ్ల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారు ప్రత్యేక అలకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రకృతి వ్యవసాయం వైపు చూపు

- ప్రధాన పంటకు ముందే.. స్వల్పకాలిక పంటలు సాగు
- 30 రకాల విత్తనాలతో సాగుకు శ్రీకారం
- గతేడాది జిల్లాలో 37వేల ఎకరాలు సాగు
- ఈ ఏడాది ఖరీఫ్‌కు 52వేల ఎకరాలు లక్ష్యం
- ఇప్పటికే 10వేల ఎకరాలలో సాగు



ముప్పాళ్ల మండలం నార్నేపాడులో పీఎండీఎస్ సాగు చేసిన పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

యడ్లపాడు: మితిమీరిన రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం పలు అనర్థాలకు దారితీస్తోంది. భూమిలో సారం తగ్గిపోతోంది. ఖర్చులు పెరిగి అన్నదాతకు సేద్యం భారంగా మారుతోంది. దీంతో జిల్లాలోని ఎక్కువ మంది రైతులు జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్(ప్రకృతి వ్యవసాయం) వైపు మళ్లుతున్నారు. ఈ విధానంలో రైతులు సాగు పెట్టుబడి తగ్గించుకునేందుకు పీఎండీఎస్ (ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ ఫార్మింగ్) ఎంతో దోహదపడుతుంది. ఖరీఫ్ సీజన్‌లో తాము వేయబోయే ప్రధాన పంటకు ముందుగా పచ్చిరొట్ట ఎరువులుగా పనికొచ్చే స్వల్పకాలిక రకాలను వేసుకోవాలి. ఇందులో ఒకే రకమైన పంట కాకుండా వివిధ జాతులకు చెందిన పలు రకాల విత్తనాలను సాగు చేయడమే పీఎండీఎస్ ప్రత్యేకత. ఖరీఫ్ సీజన్‌కు ముందు కురిసిన తొలకరి వర్షాలకు గతేడాది జిల్లాలో 37 వేల ఎకరాలలో రైతులు సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 52 వేల ఎకరాల సాగు లక్ష్యంగా అధికారులు నిర్దేశించుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 23 వేల మంది రైతులకు పీఎండీఎస్ కింద విత్తనాలను పంపిణీ చేశారు. ప్రకృతి సాగు చేసే అన్ని ప్రాంతాల్లోని సిబ్బంది వద్ద లక్ష్యానికి సరిపడా కిట్లు అందుబాటులో ఉన్నాయి.

పచ్చిరొట్ట విత్తనాలతో పాటు...

పీఎండీఎస్‌లో పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపెసరతోపాటు నవధాన్యాలు (గోధుమలు, వడ్లు, కందులు), చిరుధాన్యాలు (జొన్నలు, కొర్రలు, రాగులు, సజ్జలు), పప్పుధాన్యాలు (పెసర, శనగ, ఉలవలు, మినుములు), నూనెగింజలు (నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం), ఆకుజాతి (తోటకూర, గోంగూర, పాలకూర), కూరగాయలు (వంగ, బెండ, గోరుచిక్కుడు), తీగజాతి (బీర, పొట్ల, సొర), దుంపజాతి (ముల్లంగి, క్యారెట్, బంగళాదుంప), సుగంధ ద్రవ్యాలు (ఆవాలు, మెంతులు, ధనియాలు), పూలజాతుల్లో బంతి ఇలా అన్ని జాతులకు చెందిన 30 రకాల విత్తనాలను సాగు చేస్తే భూసారం వృద్ధి చెందుతుంది. ఆయా పంట దిగుబడులపై ఆదాయం వస్తుంది. పశువులకు మేత లభిస్తుంది. అన్నింటికి మించి పర్యావరణ పరిరక్షించుకునే అవకాశాలు ఉన్నాయి.



సంగంగోపాలపురంలో 30 రకాల విత్తనాల బ్యాగుల్ని పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు అనుకూలం

మెట్ట భూముల్లో ప్రధాన పంటగా పత్తిసాగు చేసే రైతులు జిల్లాలో 10వేల ఎకరాలలో పీఎండీఎస్‌ను సాగు చేశారు. ఇంకా ఈ సాగు చేయని వారు సీజన్ సమీపించినందున చేయడం సాధ్యంకాదు. కాబట్టి పీఎండీఎస్‌కు బదులు వారు అంతర పంటలు వేసుకుంటే మేలు. సజ్జ, బెండ, అలసందలు, చిక్కుడు, అనుములు, కంది రకాల్ని ఆరు వరసలకు ఒక వరస చొప్పున వేసుకోవాలి. అలాగే పొలం చుట్టూ నాలుగు వరుసల్లో సరిహద్దు పంటలుగా జొన్న, సజ్జ, వాటి మధ్యలో ఆముదం మొక్కల్ని వేసుకోవాలి. సాళ్ల మధ్య 5 అడుగులు, మొక్కల మధ్య రెండు అడుగుల దూరం ఉండాలి. ఇలా చేయడం వల్ల జీవవైవిధ్యం పెరిగి నాణ్యత కలిగిన అధిక దిగుబడులు సాధించవచ్చు. అలాగే మిగిలిన పంటలు సాగు చేసే రైతులు పీఎండీఎస్‌ను వేసుకోవచ్చు.

– కె అమలకుమారి డీపీఎం, ప్రకృతి వ్యవసాయం పల్నాడు

మూడేళ్లుగా సాగు చేస్తున్నా...

మూడేళ్లగా ప్రధాన పంట సాగుకు ముందుగా పీఎండీఎస్ విధానంలో 30 రకాల విత్తనాలను వేస్తున్నా. ఎకరన్నర మిర్చి సాగు చేసే పొలంలో ఈ విధానం చేపట్టాను. నవధాన్యాలు, చిరుధాన్యాలు తదితర విత్తనాలు వేసిన వారంలోనే మొక్క దశకు వస్తాయి. 35–40 రోజుల్లో పూర్తిస్థాయిలో ఎదుగుతాయి. వీటిల్లోనే పశువులను మేపుకోగా, మిగిలిన దానిని దుక్కిలో దున్ని వారం రోజులపాటు ఉంచుతాం. పెట్టుబడి తగ్గి, వర్షాలు తక్కువగా ఉన్నా, చీడపీడలు సోకకుండా తట్టుకునే శక్తి మొక్కలకు లభిస్తుంది.

కాకుమాను నాగరాజు, నార్నేపాడు, ముప్పాళ్ల మండలం

సుహృద్భావ వాతావరణంలో బక్రీద్

- ముందుగా అనుమతి తీసుకున్న జీవాలను మాత్రమే వధించాలి
- అనుమతి తీసుకున్న ప్రదేశాల్లోనే మాంసం విక్రయాలు జరపాలి
- కలెక్టరేట్‌లో ముస్లిం పెద్దలు, అధికారులతో జిల్లా కలెక్టర్ ఐ.లత్కర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నరసరావుపేట: ఈ నెల 17వ తేదీన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులందరూ సుహృద్భావ వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బి లత్కర్ కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన హాలులో బక్రీద్ పండుగ నిర్వహణపై సంబంధిత ముస్లిం పెద్దలు, వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి పొందిన నిర్దేశిత ప్రాంతాల్లోనే మాంసం విక్రయించాలని, వ్యర్థ పదార్థాలను డ్రెయిన్‌లో కలపకుండా ప్రత్యేకంగా పారవేసి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జీవాలను అక్రమంగా తరలించరాదని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రివెన్షన్ అండ్ ప్రొహిబిషన్ ఆఫ్ స్లాటరి యాక్ట్–1977, ట్రాన్స్‌ఫర్డ్ ఆఫ్ యానిమల్ రూల్స్–1978, 2001 ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భంతో ఉన్న, అనారోగ్యం, చిన్న చిన్న జీవాలను వధించకూడదని, అనుమతి పొందిన జీవాల మాంసం మాత్రమే విక్రయం చేయాలన్నారు. నోడల్ ఆఫీసర్ వద్ద అనుమతి అవసరమని, నోడల్ ఆఫీసర్‌గా వెటర్నరీ డాక్టర్ నరసింహులు నియమించడం జరిగిందన్నారు. వారి నెంబరు:94915 02474లో సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ముస్లింలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్వో కె.వినాయకం, అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కాంతారావు, ఆర్‌టీవో టి.పరంధామరెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- బక్రీదు ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి
- కంట్రోల్ రూమ్ నంబరు 9440796184
- జిల్లా ఎస్పీ మలికా గార్గ్



నరసరావుపేట: జిల్లాలో సోమవారం బక్రీద్ సందర్భంగా మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మలికా గార్గ్ హెచ్చరించారు. శనివారం ఆమె మీడియాకు వివరాలను విడుదల చేశారు. ప్రశాంత వాతావరణంలో ముస్లింలు బక్రీద్ పండగ జరుపుకునేందుకు పోలీసులతో మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణ చట్టం–2017 అమలులో ఉన్నందున గోవులను ఒక చోట నుంచి మరో చోటుకు తరలించే క్రమంలో తగిన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. గోవులను వధించడం పూర్తిగా నిషిద్ధమని, ఈ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, అట్టివారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి గోవుల రవాణాపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 9440796184కు సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

న్యూస్‌రీల్

'నేను బడికి పోతా' కమిటీల ఏర్పాటు

డీఈఓ వెంకటేశ్వర్లు



నరసరావుపేట ఈస్ట్: పాఠశాలకు రాని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు చేపట్టిన 'నేను బడికి పోతా' కార్యక్రమం విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి జులై 12వ తేదీ వరకు బడి బయట విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. మండల స్థాయి కమిటీలో ఎంపీడీఓ చైర్మన్‌గా, మండల విద్యాశాఖాధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామ స్థాయి కమిటీకి చైర్మన్‌గా పేరెంట్స్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. గ్రామ/మండల స్థాయిలో ఎన్యూమరేటర్లుగా విలేజ్ వలంటీర్లు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సీఆర్‌పీ, ఐఈఆర్‌పీ, పీటీఐ, కేజీబీవీలలోని సీఆర్‌టీ, అంగన్వాడీ కార్యకర్తలు వీరందరితో బృందాలుగా ఏర్పాటు చేసి బడికి రాని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేసి 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాఠశాలలో చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, అన్ని యాజమాన్యాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు నేను బడికి పోతా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మెడికల్ యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ



గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 18వ రాష్ట్ర మహాసభ పోస్టర్లు శనివారం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.టి.కె.రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 27న గుంటూరు జీజీహెచ్‌లోని యూనియన్ కార్యాలయంలో మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ జరగనుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డె బాలయ్య, నేతలు నాగరాజు, వెంకటేశ్వరరావు, శంకరరావు, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్‌గోదావరిపై గుంటూరు విజయం



మూలపాడు(ఇబ్రహీంపట్నం): వెస్ట్‌గోదావరి జట్టుపై గుంటూరు జిల్లా జట్టు 132 పరుగుల తేడాతో భారీ విజయం నమోదు చేసుకుంది. మూలపాడు గ్రామంలోని ఏసీఏ గ్రౌండ్‌లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెంట్రల్ జోన్ అండర్ 23 ఇంటర్ డిస్ట్రిక్ట్ వన్‌డే మెన్ క్రికెట్ టోర్నీలో ఐదో రోజు శనివారం వెస్ట్ గోదావరి, గుంటూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గుంటూరు జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగుల భారీస్కోర్ చేసింది. జట్టు క్రీడాకారులు చందు 79 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్స్‌లతో 109, మహ్మద్ సిద్దిక్ 48 బంతుల్లో 7 ఫోర్లుతో 60 పరుగులు చేసి జట్టు భారీస్కోర్‌కు తోడ్పడ్డారు. అనంతరం బ్యాటింగ్ చేసిన వెస్ట్ గోదావరి జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 225 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. జట్టులో స్వామినాయుడు 64, కె.ఎస్.ఎన్.రాజు 87 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. గుంటూరు జట్టు 132 పరుగుల తేడాతో విజయం సాధించింది.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.60 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 810.70 అడుగుల వద్ద ఉంది.

క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతా..

- నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- మళ్లీ పార్టీ జెండా ఎగిరేందుకు కృషి చేస్తా
- నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటా
- నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: క్రియాశీల రాజకీయాల్లోనే ఉన్నానని, భవిష్యత్‌లో కూడా కొనసాగుతానని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను రాజకీయాలకు గుడ్‌బై చెప్పినట్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిగా మరెవరినో నియమించినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని ఖండిస్తున్నట్లు తెలిపారు. తమకు ప్రతిపక్షంలో ఉండటం కొత్తేమీకాదని, 2014 నుంచి 19వరకు ప్రతిపక్షంలో ఉంటూ ఎన్నో సవాళ్లు, దాడులు ఎదుర్కొని పోరాటాలు చేశామన్నారు. ఇప్పుడు కూడా 2024 నుంచి భవిష్యత్‌లో కూడా పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించి 12రోజులు మాత్రమే అయిందన్నారు. తనకు ఈనెల 20వరకు కండిషన్ బెయిలు ఉండటం వలన పోలీసులు, కోర్టు ఆంక్షల వలన బయటకు రాలేక, గ్రామాలకు వెళ్లలేకపోతున్నామన్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది వారికి తగదన్నారు. 2011 నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసింది తానేనని స్పష్టం చేశారు. తాను రాజకీయాల్లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. నూతన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వారిచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో రోడ్డుపైకి వచ్చి ప్రజల కోసం పోరాడుతామన్నారు. ఇప్పుడు తనపై దుష్ప్రచారం చేస్తున్న వారే మొదటి నుంచి తనపై కావాలనే పనికట్టుకొని విష ప్రచారం చేస్తున్నారన్నారు.

తాను కార్యకర్తల కోసం పోరాటం చేసేందుకు సిద్ధమని, వారికి ఎటువంటి ఇబ్బంది కలిగినా ముందుకొస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ జెండా మోసేందుకు, పార్టీ జెండా నియోజకవర్గంలో మళ్లీ ఎగిరేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలకు తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని కోరారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ

- అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ
- 29న లోక్ అదాలత్‌పై సమావేశం

నరసరావుపేటటౌన్:జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్.సత్యశ్రీ కోరారు. పోలీస్ అధికారులతో శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 29న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలన్నారు. అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులతోపాటు సివిల్ కేసులు పరిష్కరించబడతాయన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విలువైన సమయాన్ని వృథా కాకుండా కాపాడుకోవాలన్నారు. న్యాయమూర్తులు కె.మధుస్వామి, ఆర్.ఆశీర్వాదంపాల్, టి.ప్రవల్లిక, న్యాయవాద సంఘ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, సీఐలు కృష్ణారెడ్డి, భాస్కర్, ఫిరంగిపురం సీఐ వీరేంద్రబాబు పాల్గొన్నారు.

సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తి

ఖైదీలకు అందించే సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్.సత్యశ్రీ అన్నారు. స్థానిక సబ్‌జైల్‌ను శనివారం సందర్శించిన ఆమె అక్కడ ఖైదీలకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. రిమాండ్ ఖైదీలకు చట్టపరంగా ఉన్న సౌలభ్యాలను వివరించారు. ఉచిత న్యాయసహాయం పొందే విధానంపై అవగాహన కల్పించారు. సబ్‌జైల్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. సబ్‌జైల్ పర్యవేక్షణాధికారి రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

శిక్షణ అపురూపం

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

- వందలాది మంది యువతులు, మహిళల ఉపాధికి ఊతం
- శిక్షణ ముగిసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేత
- ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామంటున్న మహిళలు
- ఇతరులకూ ఉపాధి చూపుతామంటూ ధీమా

అందమే ఆనందం.. ఆనందమే జీవిత మకరందం అన్నారో సినీ కవి.. అందంగా కనిపించేందుకు అందరూ ఇష్టపడతారు.. మహిళల్లో ఈ ఆసక్తి కాస్తంత ఎక్కువ.. అందంగా కనిపించడం ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందనడంలో సందేహం లేదు. తమ అందానికి మెరుగులు దిద్దుకునేందుకు బ్యూటీపార్లర్ల బాట పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో.. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు సైతం రెట్టింపయ్యాయి. ఇందులో రాణించాలనుకునే యువతులు, మహిళలకు 'సాక్షి మైత్రి మహిళ' అండగా నిలుస్తూ.. ఉపాధికి మార్గం చూపుతూ.. వారి భవితకు బంగారు బాటలు వేస్తోంది.



సాక్షి ఆధ్వర్యంలో మైత్రి మహిళ బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నల్లూరి సుజాత

నగరంపాలెం: నేటిరోజుల్లో తమ అందానికి మరింత మెరుగులు దిద్దించుకునేందుకు మహిళలు బ్యూటీపార్లర్ల వైపు చూస్తున్నారు. దీంతో అనేక మంది నిరుద్యోగ యువతులు, మహిళలకు బ్యూటీషియన్ రంగం ఉపాధి చూపుతోంది. ఈ క్రమంలో 'సాక్షి మైత్రి మహిళ' ఎన్నో ఏళ్లుగా బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ అందిస్తోంది. వారి జీవనానికి ఎటువంటి ఢోకా ఉండదనే ఒక భరోసాను కల్పించింది. ఈ క్రమంలో మరోసారి సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటీషియన్ శిక్షణకు గుంటూరు నగరంతోపాటు, ఉమ్మడి జిల్లా నుంచి మహిళలు పోటీపడ్డారు. గతనెల 20 నుంచి ఈనెల 15వ తేదీ వరకు గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని షి అండ్ షైన్ హెర్బల్ బ్యూటీక్లినిక్‌లో సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మహిళలకు తర్ఫీదిచ్చారు. నెల రోజులపాటు నిర్విరామంగా జరిగిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. దీంతో శిక్షణ పూర్తయిన వారికి ధ్రువీకరణ పత్రాలను శిక్షకురాలు నల్లూరి సుజాత అందించారు. తమ జీవనోపాధికి ఒక భరోసాను కల్పించారని, తమ జీవితాలు బ్యూటిఫుల్‌గా ఉంటాయని శిక్షణ పొందిన వారు తెలిపారు.

ప్రత్యేక శ్రద్ధ చూపారు..



ప్రస్తుతం నేను బ్యూటీషియన్‌గా చేస్తున్నా. గతనెలలో సాక్షి దినపత్రిలో వెలువడిన ప్రకటనతో దరఖాస్తు చేశాను. కోర్సులో మరెన్నో అంశాలను నేర్చుకోవచ్చునని భావించా. అలాగే తెలియని అనేక కొత్త విషయాలను ఇక్కడ కూలంకుషంగా నేర్పించారు. ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. శిక్షణ అనంతరం ఉపాధి పొందవచ్చనే ఒక భరోసా, ధైర్యం ఏర్పడింది. దీనికితోడు ఉపాధి అవకాశాలు (ప్లేస్‌మెంట్స్) చూపించడం చాలా బాగుంది.

– అమృత, వెంగళరావునగర్, గుంటూరు

ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తున్నాం..



సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు దాదాపు 250 మంది యువతులు, మహిళలకు తర్ఫీదిచ్చాం. ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది ప్రస్తుతం సొంతంగా బ్యూటీపార్లర్‌లను నిర్వహిస్తున్నారు. వారి జీవనోపాధికి ఎటువంటి ఇబ్బందిలేదు. పైగా ఇతరులకు సైతం ఉపాధి చూపుతున్నారు. భవిష్యత్‌లో మరింతమందిని బ్యూటీషియన్‌లుగా తీర్చిదిద్దేందుకు సిద్ధమవుతున్నాం.

– నల్లూరి సుజాత, షి అండ్ షైన్ హెర్బల్ బ్యూటీపార్లర్ నిర్వాహకురాలు/శిక్షకురాలు

సాక్షి మహిళా మైత్రికి ధన్యవాదాలు..



శిక్షణలో త్రెడ్డింగ్, హెయిర్‌కేర్, బ్రైడల్ మేకప్స్, పెడిక్యూర్, డ్యాండ్రఫ్ తదితర అంశాలపై తర్ఫీదిచ్చారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం రానున్న రోజుల్లో జీవనోపాధికి చక్కగా ఉపయోగపడనుంది. నేటి దినాల్లో యువతులు, మహిళలు అందంగా ఉండేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఏదైనా శుభకార్యం జరిగితే చక్కగా అలంకరించుకుని వెళ్లేందుకు ప్రాధాన్యత చూపుతున్నారు. దీంతో మా ఉపాధికి ఎటువంటి ఢోకా ఉండదు. సాక్షి మహిళ మైత్రికి ధన్యవాదాలు.

– కె.ప్రసన్న, నెహ్రూనగర్, గుంటూరు

ఇతరులకూ 'ఉపాధి'



సాక్షి దినపత్రికలో ప్రకటన చూసి, ఇందులో చేరాను. నెల రోజులపాటు పలు అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. అంతేగాక ప్రాక్టికల్‌గా చేయించారు. అందులో మెలకువలు నేర్పించారు. అందంగా ఉండేందుకు వచ్చే యువతులు, మహిళలతో ఎలా మాట్లాడాలనే అంశాలపై కూడా శిక్షణ ఇచ్చారు. ఇక్కడ నేర్చుకున్న శిక్షణతో త్వరలో ఒక బ్యూటీపార్లర్ ఏర్పాటు చేసుకుని, ఇతరులకు సైతం ఉపాధి చూపుతాను.

– ఎస్.నాగరాణి, నరసరావుపేట

ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులు పునరుద్ధరించాలి

ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌బాబు

యడ్లపాడు: ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులు, ప్రయోజనాలను నూతన ప్రభుత్వం పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు బెజ్జం సంపత్‌బాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లిష్ రెండు మీడియాలని కొనసాగించాలని, 117వ ఉత్తర్వులను రద్దు చేయాలని చెప్పారు. రాష్ట్రంలోని లక్షలాది ఉద్యోగ, ఉపాధ్యాయ జీవన్మరణ సమస్య అయిన సీపీఎస్, జీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్‌సీకి ముందే ఐఆర్‌ను ప్రకటించి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక రంగాలకు ఉన్న రూ.25 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మెగా డీఎస్సీలో 2005 నాటి విధానాలను అనుసరిస్తూ తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున నియామకాలు చేపట్టాలన్నారు. తల్లికి వందనం పథకం కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే వర్తింపజేయాలని కోరారు. ప్రకటన చేసిన వారిలో ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు వీఎస్ మల్లేశ్వరాచారి, టీ శివనాగరాజు, బి.విజయానంద్ ఉన్నారు.

కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

దాచేపల్లి: కానిస్టేబుల్ నివాసంలో చోరీ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఏఎన్ఎస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న తడికపల్లి నాగార్జున నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఘటనపై ఎస్ఐ సంధ్యారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... ఏఎన్ఎస్ కానిస్టేబుల్ నాగార్జున నారాయణపురం ఆర్ అండ్ బీ బంగ్లా వెనుక వీధిలో నివాసం ఉంటున్నాడు. పదిరోజుల కిందట భార్య పుట్టింటికి వెళ్లగా, నాగార్జున పిన్నెల్లిలో పికెట్ విధుల్లో ఉన్నాడు. శనివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళాలు, బీరువా పగులగొట్టి ఉండటం గుర్తించాడు. బీరువాలో ఉన్న 68 గ్రాముల బంగారు, 15 తులాల వెండి, రూ.20వేలు నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రమేష్, పక్కన సీఐలు సుధాకర్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు

తెనాలిరూరల్: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక టూ టౌన్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ ఎం. రమేష్ వివరాలను వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన పఠాన్ నస్కర్ ఐదేళ్ల క్రితం తెనాలి వచ్చి మగ్గం పని చేస్తున్నాడు. తనకు పరిచయమున్న పశ్చిమ బెంగాల్‌కే చెందిన మహమ్మద్ షఫీ సర్దార్(ఏడాదిగా తెనాలిలో ఉంటున్నాడు. ఇటీవల గంజాయి కేసులో త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు) వద్ద గంజాయి కొనుగోలు చేసి చిన్న పొట్లాలుగా కట్టి విక్రయిస్తున్నాడు. నస్కర్ వద్ద ప్యాడిసన్‌పేటకు చెందిన పురుషోత్తం నాని గంజాయి కొనుగోలు చేస్తుండేవాడు. ఈక్రమంలో నస్కర్, నానిలు తెనాలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ గేటు వద్ద ఉన్నారని వచ్చిన సమాచారంతో టూ టౌన్ సీఐ ఎం.సుధాకర్, సిబ్బంది ఆకస్మిక దాడి చేసి అదుపులోకి తీసుకోగా వారి వద్ద 1500 గ్రాముల గంజాయి లభించింది. దీంతో ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐలు సుధాకర్, టి.వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ పి.కోటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

'యూపీఎస్సీ సివిల్స్' ఉచిత వర్క్‌షాప్

గుంటూరు ఎడ్యుకేషన్: యూపీఎస్సీ సివిల్స్–2025కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఈనెల 19 నుంచి 10 రోజుల పాటు ఉచిత వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు చెందిన రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ గడియారం వివేకానంద శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సివిల్స్ పరీక్షా విధానం, జనరల్ స్టడీస్‌లోని అన్ని సబ్జెక్టులు, ఆప్షనల్ ఎంపిక, దినపత్రికల పఠనం, నోట్సు ప్రిపరేషన్ విధానం వంటి అంశాలపై సీనియర్ అధ్యాపకులు సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఆశావహులైన అభ్యర్థులు 98660 79891 నంబరుకు వాట్సాప్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

BUCHEPALLI VENKAYAMMA SUBBAREDDY ENGINEERING COLLEGE
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU, Kakinada)
Ongole - Kurnool Road, CHIMAKURTHY - 523226, Prakasam Dist, A.P.,
Cell: 70936 42555, 96403 50224. E-mail: bvsrec@gmail.com
WALK - IN INTERVIEW
✣ PROFESSORS & ASSOCIATE PROFESSORS: (only Ph.D.): CSE,
✣ ASSISTANT PROFESSORS :
for CSE, CSE-DS, ECE, PHYSICS & MATHEMATICS
Interview Date : 19-06-2024 (Wednesday) & 20-06-2024 (Thursday)
Time : 10:00 AM to 04:00 PM
Venue: Buchepalli Venkayamma Subbareddy Engineering College, Chimakurthy.
Secretary & Correspondent

వ్యసనాలకు బానిసై చోరీల బాట

- దొడ్లేరులో రూ.10.38 లక్షలు అపహరణ
- నిందితుడు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ గురునాథ్‌బాబు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ గురునాథ్‌బాబు, పక్కన సీఐ మంగారావు, ఎస్ఐ మహమ్మద్ షఫీ, వెనుక ముసుగులో నిందితుడు జవ్వాది సురేష్

సత్తెనపల్లి: మద్యం, పేకాట, చెడు వ్యసనాలకు బానిసైన ఓ యువకుడు అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం లేక దొంగతనాలు ఎంచుకున్నాడు. చివరకు పోలీసుల చేతికి చిక్కి కటకటాల పాలయ్యాడు. సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయంలో శనివారం సత్తెనపల్లి డీఎస్పీ జి.గురునాథ్ బాబు చోరీల బాట పట్టిన యువకుడి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. క్రోసూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన జవ్వాది సురేష్ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా మద్యం, పేకాట, చెడు వ్యసనాలకు బానిసై కుటుంబ ఖర్చులకు అతని సంపాదన సరిపోక చుట్టుపక్కల గ్రామాలలో అప్పులు చేశాడు. చెడు వ్యసనాలకు కుటుంబ ఖర్చులకు చేసిన అప్పులు తీర్చడానికి డబ్బు కోసం తిరుగుతూ ఈ నెల 13న అర్ధరాత్రి 2.00 గంటల సమయంలో క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో పోసిపోగు ఆంధ్రబాబు ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. 155.950 గ్రాముల బంగారు వస్తువులు, 132 గ్రాముల వెండి వస్తువులు, రూ.3,500 నగదు, సెల్‌ఫోను మొత్తం కలిపి సుమారు రూ. 10,38,500 ఉన్న ట్రంకు పెట్టెను అపహరించుకుపోయాడు. దీనిపై జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆదేశాల మేరకు ఈ కేసును ఛేదించేందుకు సత్తెనపల్లి డీఎస్పీ పర్యవేక్షణలో పెదకూరపాడు సర్కిల్ సీఐ జి.మంగారావు, క్రోసూర్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ, మరో ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లు, ఒక పోలీస్ కానిస్టేబుల్, ఒక హోంగార్డును బృందంగా ఏర్పాటు చేసి చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకునేందుకు నిఘా ఏర్పాటు చేశారు ఈ క్రమంలో శనివారం అనంతవరం గ్రామంలో మెయిన్ సెంటర్ వద్ద జవ్వాది సురేష్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 155.950 గ్రాముల 15 రకాల బంగారు ఆభరణాలు, 132 గ్రాముల 8 రకాల వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్, రూ.3,500 నగదు స్వాధీన పరుచుకున్నారు. జవ్వాది సురేష్ క్రైమ్ నెంబర్ 158/2015లో క్రోసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పత్తి దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యి జైలు పాలయ్యాడు. ఈ కేసు ఛేదించేందుకు పెదకూరపాడు సర్కిల్ సీఐ జి.మంగారావు, క్రోసూర్ ఎస్ఐ షేక్ మొహమ్మద్ షఫీ, హెడ్‌కానిస్టేబుళ్లు ఎం.దాసు, బి.సత్యంరాజు, ఎం.రామకోటేశ్వరరావు, కానిస్టేబుల్ బి.రమేష్ బాబు, హోంగార్డు షేక్ జానీ సహకరించారు.

ఇంటింటి సర్వేలో క్యాన్సర్ కేసులు గుర్తించాలి

గుంటూరు డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి



మాట్లాడుతున్న డాక్టర్ కొర్రా విజయలక్ష్మి, పక్కన డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు

గుంటూరు మెడికల్: ఇంటింటి సర్వేలో క్యాన్సర్ కేసులను గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి పేర్కొన్నారు. గుంటూరు మెడికల్ కళాశాలలో ఎస్‌పీఎం గ్యాలరీలో వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలకు మూడు రోజుల 'సబ్ డిస్ట్రిక్ లెవెల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' శనివారం ముగింపు కార్యక్రమంలో డీహెచ్‌ఎంఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణలో తెలుసుకొన్న విషయాలను, ఆగస్టులో జరగనున్న ఇంటింటి సర్వేలో అనుమానాస్పద క్యాన్సర్ కేసులను గుర్తించాలన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలకు సంబంధించిన ఆరు ప్రశ్నల పత్రాన్ని తీసుకుని వెళ్లి, గృహ సందర్శనలో ప్రశ్నలు అడిగి సమాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయాలన్నారు. అక్కడ వైద్యాధికారి వారిని పరీక్షించి, అవసరాన్ని బట్టి అనుమానాస్పద కేసులను, తృతీయ శ్రేణి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. అక్కడ క్యాన్సర్ నిర్ధారణ కేసులకు చికిత్స చేసి తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తారన్నారు. కార్యక్రమానికి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ తేజ, డెంటిస్ట్, గర్భకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ అనూష పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు



కంది విత్తనాల సంచులు అందజేస్తున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు

ఫిరంగిపురం: వర్షాధార పంటలైన పత్తి, కంది సాగుతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖాధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఎన్‌సీసీఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు కంది విత్తనాల సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సహకార సంఘాలు ఎప్పటికప్పుడు వివిధ పథకాల కింద వ్యవసాయ సరకుల సేకరణలో అంతర్భాగంగా ఉండాలన్నారు. పప్పుధాన్యాలు పండించే రైతులకు కనీస భరోసా వస్తుందని చెప్పారు. కనీస మద్దతు ధర లేదా కొనుగోళ్ల ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం ఉంటాయన్నారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన 75 మంది రైతులకు కందివిత్తనాల సంచులు అందజేశారు. కార్యక్రమంలో ఏడీఏ ఎం.సునీల్, ఏఓ వాసంతి, ఎంపీడీఓ విమాదేవి, మండవ నరసింహారావు, సుభానీ పాల్గొన్నారు.

రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య

చేబ్రోలు: వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామ పరిధిలోని సంగం జాగర్లమూడి రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రేపల్లె– గుంటూరు ప్యాసింజర్ రైలు ఉదయం సంగం జాగర్లమూడి రైల్వే స్టేషన్ వద్ద ఆగింది. బయలుదేరి వెళ్లే సమయంలో అకస్మాత్తుగా ఓ వృద్ధుడు కదిలే రైలు చక్రాల వద్ద తల పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనతో తల, మొండెం వేరు పడ్డాయి. రైల్వే సిబ్బంది సమాచారంతో గుంటూరు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సమాచారాన్ని సేకరించారు. మృతుడు జేబులో చేబ్రోలు, యడ్లపాటినగర్‌కు చెందిన నామ భాను ఆధార్ కార్డు ఉంది. దాని ప్రకారం రైల్వే పోలీసులు మృతుడి వివరాల కోసం సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపారు. గుంటూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పరిశోధన విద్యార్థులకు ఉజ్వల భవిత

ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సి.శాస్త్రి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సి.శాస్త్రి

చేబ్రోలు: గణిత రంగంలో పరిశోధనలు చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సి.శాస్త్రి తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మేథమ్యాటిక్స్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్ అనే అంశంపై మూడు రోజుల పాటు హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ, హైదరాబాద్ ప్రొఫెసర్ సి.శాస్త్రి మాట్లాడుతూ విభిన్న వర్గాల వినియోగదారులు, వారి అభిరుచులు, వారి అవసరాలను గుర్తించే క్రమంలో సమాచారాన్ని సేకరించడం.. వాటిని క్రోడీకరించి వర్గీకరిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ రంగాలలో పరిశోధనలు పెరిగినట్లయితే మానవాళికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. హైదరాబాద్‌లోని నోవార్టిస్ కంపెనీ డేటా అనలిస్ట్ డాక్టర్ ఎం.వేణుగోపాల రావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు వారి బ్రాంచిలకు సంబంధించిన సబ్జెక్టులపైనే కాకుండా ప్రాథమిక సైన్స్, మేథమేటిక్స్ విషయాలపై అవగాహనతో ఉంటే ఎంతో మంచిదని తెలిపారు. మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ వంటి స్పెషలైజేషన్లు చదివి స్టాటిస్టికల్ అనాలిసిస్ సిస్టమ్, హడూప్ వంటి సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లలో శిక్షణ పొందితే డేటా సైంటిస్ట్ నైపుణ్యాలు సొంతం చేసుకోవచ్చన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఆయా విభాగాల డీన్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

రూ.1.99 లక్షల విలువైన మిరప విత్తనాల అమ్మకాలు నిలిపివేత



విజయ శానిటరీ సీడ్స్ దుకాణంలో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఏడీఏ తిరుమలాదేవి, ఏఓ కిషోర్

కొరిటెపాడు(గుంటూరు): లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని పురుగు మందుల పరీక్షా కేంద్రం సహాయ సంచాలకులు సీహెచ్ తిరుమలాదేవి సూచించారు. శనివారం ఆమె పట్నంబజారులోని పలు విత్తన దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించారు. స్టాకు రిజిష్టరులోని స్టాకు వివరాలతో పాటు, గిడ్డంగుల్లోని స్టాకును పరిశీలించారు. సోర్స్ సర్టిఫికేట్ చూపని కారణంగా విజయ శానిటరీ సీడ్స్ షాపులో సుఫల అగ్రిజెనిటిక్స్, నన్‌హెమ్స్ కంపెనీలకు సంబంధించిన రూ.1.99 లక్షల విలువ గల 300(10 గ్రాములు) ప్యాకెట్ల మిరప విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేశారు. షాపు యజమానికి షోకాజు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ తిరుమలాదేవి మాట్లాడుతూ విత్తన డీలర్లు రిజిష్టర్లు, స్టాక్ బోర్డులు తప్పనిసరిగా దుకాణాల ఎదుట ప్రదర్శించాలని సూచించారు. రైతులను నష్టపరిచేలా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. విత్తనాలు, ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రతి కొనుగోలుకు విధిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. గుంటూరు అర్బన్ ఏఓ బి.కిషోర్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక సౌష్టవం, మానసికోల్లాసం

- బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ
- జెడ్పీ హైస్కూలులో విద్యార్థులకు పాఠ్య,నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన

పిట్టలవానిపాలెం: క్రీడలు శారీరక సౌష్టవంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు.మండలంలోని ఖాజీపాలెం డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్ని శనివారం ప్రారంభించారు. తొలుత కళాశాల ఆవరణలోని సరస్వతీ దేవి, నన్నయ్య విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని తెలిపారు. కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను అలవరుస్తాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న పోటీల్లో 11 జిల్లాలకు చెందిన పురుషులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే నరేంద్రవర్మ పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో ఆర్వో ప్లాంటు పని చేయకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు భూపతిరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల ఉన్నతికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కర్లపాలెం జెడ్పీటీసీ సభ్యులు పిట్ల వేణుగోపాలరెడ్డి, కళాశాల పాలక మండలి అధ్యక్షుడు డాక్టర్ మంతెన నరసరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శివప్రసాద్, శివాజీరాజు, మంతెన కృష్ణంరాజు, టీడీపీ నాయకులు మంతెన కృష్ణమూర్తిరాజు, నరసరాజు, దోమ నాగేశ్వరరెడ్డి, మంతెన గంగరాజు, మెండు చంటి, దండు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ Software ఉద్యోగం చేయాలని ఉందా మెడికల్ కోడింగ్ మరియు సాఫ్ట్‌వేర్ కోడింగ్‌లో Training తీసుకొని మీ ప్రాంతాలలోనే ఉద్యోగం పొందే సదవకాశం మరిన్ని వివరములకు సంప్రదించండి. Prahansoft Pvt Ltd, నరసరావుపేట 99898 93262

COACHING

■ DSC SGT & SA:Telugu, Hindi, Maths, Social, Biology Class Starts: 20/06/24 హాస్టల్ వసతి కలదు/ అడ్మిషన్ జరుగుచున్నది. శ్రీ వర్ధని కోచింగ్ సెంటర్ 2/6 బ్రాడీపేట, గుంటూరు. 9440214612, 9553534072

ADMISSIONS

■ Degree Admissions Online from 18, June B.Sc Comp Sci / Electronics, B.Com Comp App, B.A Ecom/Hist/ Spec English BBA. PLNM Degree College, Opp: ANU ✆ 9177408565

REAL ESTATE

■ సాయి జనచైతన్య హౌసింగ్, గుంటూరు, గోరంట్ల, పెదకాకాని, వెనిగండ్ల, భ్రమరాంబపురం, సొసైటీ ఫ్లాట్స్ కొనబడును, అమ్మబడును. సంప్ర: 9030005005, 9000630146

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్లాట్లు, అమ్మదలచినా కొనదలచినా సంప్రదించగలరు. 6281494079

■ గుంటూరులో మరియు చుట్టుపక్కల పరిధిలో ఉన్న స్థలములను ఎటువంటి కమిషన్ లేకుండా అమ్మిపెట్టబడును. ఓనర్లు మాత్రమే సంప్ర॥ Magic Pro Properties. Cont: 9490185765

AGRILAND FOR SALE

■ అమరావతి–క్రోసూరు రోడ్ ప్రక్కన ముసునగోడు దగ్గర 1–55 సెంట్లు, మెట్టభూమి అమ్మబడును. సంప్ర॥ ✆7702438344

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం) మేదరమెట్ల దగ్గర, దైవాలరావూరు గ్రామంలో షుమారు 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agriland) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323.

FLAT FOR SALE

■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై: 7989456509, 9542757575

■ గుంటూరు, కొరిటెపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్ రెడీ టు ఆక్యూపై:7989456509, 9542757575

■ వర్ధిత నివాస్: ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వేగేటు దగ్గర అత్యంత నాణ్యతతో గ్రానైట్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 40 లక్షలకే. ఫోన్: 98481 10543, 70938 09070.

HOUSE FOR SALE

■ అమరావతి మ్యూజియం దగ్గర 200చ॥గ॥లలో పంచాయితీ పర్మిషన్‌తో నూతనంగా నిర్మించిన ఇల్లు అమ్మబడును. సంప్ర॥✆9177546316

■ ఇళ్ళ స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు కొనాలన్న, అమ్మాలన్న సంప్రదించండి. డాక్టర్లకు హాస్పిటల్స్ ఇప్పించగలము. డోర్.నెం. 11–12–117. ఫోన్: 98668 68822

■ గుంటూరు సిటీ గోరంట్ల యాదవుల బొంత సాయి సొదా అపార్ట్‌మెంట్ రోడ్డు 215 చ॥ గ, 2 BHK, 3BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్, మున్సిపల్ వాటర్, బ్యాంక్‌లోన్. 9849510021

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ Sai Township Tummalapalem Gunture Carturi Medical College Pakkana 10 Nos Plots for sale. Ph : 90142 95575, 95738 28888

SERVICES

BABY CARE CENTRE

■ సంతోష్ బేబీకేర్ సెంటర్ 4నెలల నుండి 4సం॥ వరకు మీ పాప/బాబులను జాగ్రత్తగా చూడబడును. 2వలైను అంకమ్మ నగర్, గుంటూరు. 88862 09090, 0863-2357212

BOREWELLS

■ విజయలక్ష్మి బోర్‌వెల్స్4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

MISSING

■ P.రమణారెడ్డి అనే నేను A P Secretariatలో సెక్షన్ ఆఫీసర్‌గాపనిచేస్తున్నాను. SBIసెక్రటేరియట్ అమరావతి బ్రాంచ్ నందు గల నా అకౌంట్ నెంబర్ 62185734840 చెక్ బుక్ ది.14-6-2024న నేను గుంటూరులో ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా పోయినది ఎవరికైనా దొరికితే దయచేసి తెలియజేయండి ✆98856 62438

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

SECOND SALES

■ స్కూల్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులు క్లాసు రూములో చదువుకునే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. కావలసిన వారు సంప్రదించగలరు. 9100069416

WANTED

■ గుంటూరులోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు ఆయాలు కావలెను. మంచి జీతం✆8008994476, 8985299314

■ ప్రముఖ రొయ్యల కంపెనీలో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ రేపల్లె, చీరాల, ఒంగోలు, కోట(నెల్లూరు) పరిసర ప్రాంతాల్లో ఉన్న స్టాఫ్ కావలెను(Male). Qulifier, ITI, ఇంటర్, Dip., డిగ్రీ. Sal:13000-15000, PF,ESI✆9115459456, 6300850872

■ బ్రాడీపేట, 6/2 గురవయ్య కాలేజీ వెనుక గల సృజన బేకరీ నందు పనిచేయుటకు మేస్త్రీ, వర్కర్స్ కావలెను. సంప్ర॥ ✆9951204099, 0863–2262248

■ గుంటూరులో ప్రముఖ కంపెనీలో Imported High-end కార్స్ నడుపుటకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను.అనుభవం బట్టి జీతం✆9866543339

■ గుంటూరులోని ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయటకు B.Tech చదివిన లేడీ టెలికాలర్స్ కావలెను.Salary :10K + incentives ✆9703883646

■ వాచ్‌మెన్ కావలెను. విరించి అపార్ట్‌మెంట్స్, 1/2 రైలుపేట, గుంటూరు సంప్ర॥✆9866710038,9642361467

■ సైట్ సూపర్వైజర్లు కావలెను. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ నందు అనుభవం ఉండవలెను. వయస్సు: 30-45 సం॥లు మధ్య ఉండాలి జీతం: upto 25000/- పనిచేయు స్థలం: మాస్టర్‌మైండ్స్, గుంటూరు. ఫోన్ నెంబర్: 92487 33369

■ కనుమూరి హాస్పిటల్స్, గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సీనియర్ అకౌంటెంట్ (IP & ఇన్సూరెన్స్ బిల్లింగ్ కొరకు), నర్సింగ్ స్టాఫ్ (NICU, ICU, Ward) ఆయాలు, వార్డ్ బాయ్స్ కావలెను. ✆ 9505552361, 9618877557

■ మా ఆఫీస్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను.Females మాత్రమే.జీతం10–15వేలు. 13వలైన్, అరండల్‌పేట,గుంటూరు✆7330711162, 9100472954

■ క్యాంపస్ ఇన్‌ఛార్జీలు, క్లాసు ఇన్‌ఛార్జీలు, హాస్టల్ ఇన్‌ఛార్జీలు, వార్డెన్స్‌గా పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతము: 10000/– నుండి 20000/– వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనం, వసతి కల్పించబడును)విద్యార్హతలు:InterAbove వయస్సు 21+, పనిచేయు స్థలం: మాస్టర్ మైండ్స్, గుంటూరు. ఫోన్ నెంబర్: 92484 45648

■ వాచ్‌మెన్ కావలెను. గుంటూరు లోని కమర్షియల్ కాంప్లెక్స్ నందు పనిచేయుటకు 40 సం॥లు లోపు భార్యభర్తలు కావలెను. (రజకులకు ప్రాధాన్యత) గృహవసతి కలదు. ✆ 98499 83681

■ మెస్ ఇన్‌ఛార్జీలు కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్లో లేదా కాలేజీ మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్ స్టీమ్ తిరిగే పరికరాలు గ్రైండర్లు చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం గుంటూరు. మాస్టర్ మైండ్స్ కాలేజీ, జీతము: 25000/– నుండి 30000/– వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80435

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు షేర్వర్క్, హౌసింగ్ బోర్డ్, నవభారత్ నగర్, గుంటూరు, దినపంకటాలు లో సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం✆7386743664,7386585646

■ ఒక ప్రముఖ రెసిడెన్షియల్ కాలేజీ వారి మెస్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. కేవలం శాఖాహార వంటలు మాత్రమే పనిచేయవలసిన ప్రదేశం: గుంటూరు. జీతం: కర్రీస్ మాస్టర్: 30000/–, కర్రీస్ అసిస్టెంట్: 20000/–, టిఫిన్ మాస్టర్: 30000/–, టిఫిన్ అసిస్టెంట్: 20000/–, గ్రైండర్ వేసే వాళ్ళు: 20000/– కూరగాయలు కోసేవారు 20000/–, మెస్ ఆహారం తీసుకువెళ్ళే వర్కర్స్: 10000/– మరియు భోజనం, వసతి కల్పించబడును. మా దగ్గర చేరేవారు అందరు తప్పనిసరిగా అడ్రస్‌ప్రూఫ్స్ చూపించవలెను. సంప్రదించండి. సెల్: 89784 80435

■ ITC డిస్ట్రిబ్యూటర్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. అర్హత: ఇంటర్ బైక్ తప్పనిసరి. జీతం: 12000 + inc సంప్ర॥ గుంటూరు✆9603534145

■ Wanted Male Principals (Academic) Qualification Any Degree/ B.Tech/ P.G, Age: 30 to 45, Must be Married, 5 years Experience in Education or Any Other Sector, Salary upto: 35000/- Place of Work Guntur. Master Minds. Contact: 92487 33369

■ ఇంగ్లీష్ ట్రైనర్స్ & కంప్యూటర్ ఫ్యాకల్టీస్ మరియు పార్ట్ టైమ్ ట్యూటర్స్ కావలెను. ప్రెషర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చి అపాయింట్ చెయ్యబడును. సంప్ర॥ 4/1, బ్రాడీపేట, గుంటూరు. 8639024499

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీగార్డ్సు కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం కలదు: 9848091341, 9848176358

■ గుంటూరు సిటీలోని చంద్రమౌళినగర్ & గోరంట్లలోని ప్రముఖ విద్యాసంస్థలు నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. టిఫిన్ + భోజనం కలదు. 8985250265, 6304407338

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కం॥లో సూపర్‌వైజర్ (M), MS ఆఫీస్ టైపింగ్ అనుభవం (3సం॥) గల సిస్టమ్ ఆపరేటర్స్ (M) కావలెను. ✆ 9490157852/ 7815829957

■ Wanted Degree/ B.Ed. Qualified (Nursery-10th) All Subject Teachers. Salary is Negotiable. Contact: 7013703230

■ బాపట్ల లక్ష్మీ శ్రీనివాస సుజాత షోరూం నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్-4, మెకానిక్స్-4, హెల్పర్స్-2, వర్క్‌స్ అడ్వైజర్-3, కంప్యూటర్ ఆపరేటర్-1 కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. 8248498115

■ Wanted Male Campus incharges, Male Marketing Vice Principals and Executives Qualification Any Degree. Must be Married. Salary Upto: 20,000/- place of work Master Minds College. Guntur. Contact: 9248733344

■ తెనాలిలో కాలేజ్ హాస్టల్‌లో బాయ్స్‌కు ఇంచార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించండి. వైష్ణవి జూ॥కాలేజ్ స్టేషన్‌రోడ్ 9290769284

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Age: 21 to 30 జీతం 12,000–పెట్రోలు+ ఇన్సెంటివ్స్ గుంటూరు లోకల్ వారు మాత్రమే. 8121502699/9985895737

■ గుంటూరులోని ప్రముఖ (ITC) డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ మరియు డ్రైవర్లు కావలెను. మంచిజీతం✆9177933445

■ ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు Male & Female టీచర్లు కావలెను. అర్హత ఇంటర్ – డిగ్రీ. మరియు ఆయాలు, వంటమనుషులు కావలెను.✆9550029851

■ Wanted B.Ed Teacehrs with atleast 3Yrs. Exp. to Teach Maths, Biology, Computer, Hindi(H.P.T) for High School. Need Primary Teachers also Fluency in English is Must. Attractive Sal. Guntur. 9505028760

■ తెనాలిలోని కాలేజ్ హాస్టల్‌లో పనిచేయుటకు వంటవారు కావలెను. 50 మంది హాస్టల్లో ఉంటారు. ఆసక్తిగలవారు సంప్ర॥ వైష్ణవి జూ॥కాలేజ్, స్టేషన్‌రోడ్. 9290769284

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. టైమింగ్స్ ఉ॥ 10:00 to 5:30. ✆ 9642136243

■ Wanted B.Ed Laddy Teachers to Teach 6th to 10th Classes in English medium. Food & Accommodation Available. Guntur. Ph: 93918 98905

■ లేడీ టెలికాలర్లు, హెచ్.ఆర్. మేనేజర్, రిసెప్షనిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, లేడీస్ మాత్రమే కావలెను గుంటూరులో WhatsApp 8985597933

■ Financial Company Wants to Field Collection Executives in Guntur & Chilakaluripet. Salary + Incentives. Contact : 9949972701, 8121818547.

■ విజయవాడలో పెద్దవారిని/బెడ్ పేషెంట్‌లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F, ఆయాలు, నర్సులు కావలెను. వసతి + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 98850 25559

■ గుంటూరులోని ఆఫీసు నందు పని చేయుటకు లేడి రిసెప్షనిస్ట్ మరియు టెలికాలర్ వెంటనే కావలెను. సంప్రదించండి. ✆ 81435 76579

■ 1) Sales Engineers / Executives, 2) Service Engineers / Technicians, Required for a Reputed Air Compressors Company. Contact : ✆ 98481 13083, 77805 26322, Email : coastguru@gmail.com

■ PapaRao High School, K.Uppalapadu Prakasam Dt. Wanted Primary (Female) High School Teachers in all Subjects to Teach I-X(E.M). Lady PET Also. Free Boarding & Lodging. Salary Negotiable. Cont. ✆ 70193 26579, 80086 22210.

■ గైనకాలజిస్ట్ & OT టెక్నీషియన్ కావలెను. అన్ని సదుపాయాలు గల ములుగు, వరంగల్‌లోని ఒక హాస్పిటల్‌లో ఫుల్ టైమ్ కొరకు సంప్రదించండి నెం. 9849015656.

■ శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు పెద్దవారిని, పిల్లలను, పేషంట్లను 24/7 చూసుకొనుటకు వర్కర్స్ & ANM, GNM కావలెను. జీ: 15K-18K, భోజనము, రూము ఉచితం ✆ 9154802910, 9154802911,14.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ఎడిషన్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ఈ ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని ...